***RELEASED FROM***

***CPI(M) State Office***

H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

**ప్రచురణార్థం/ ప్రసారార్థం:** **విజయవాడ,**

**తేది : 9 సెప్టెంబర్, 2021.**

ఈ రోజు మాకినేని బసవపున్నయ్య విజ్ఞానకేంద్రంలో 10 వామపక్ష పార్టీల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ(ఎం.ఎల్) లిబరేషన్ రాష్ట్ర నాయకులు హరినాథ్ అధ్యక్షత వహించారు. సమావేశం ఈ క్రింది తీర్మానాలు చేసింది.

**సంయుక్త కిసాన్ మోర్చా (SKM) ఈనెల 27న నిర్వహించ తలపెట్టిన భారత్ బంద్‌కు మద్దతు**

ఈ నెల 27వ తేదీన జరిగే భారత్‌బంద్‌కు మద్ధతునివ్వాలని 10 వామపక్ష పార్టీలు రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాయి.

నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని, కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ గత 10 నెలలుగా రైతాంగం చారిత్రక ఉద్యమం నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించకుండా మొండి వైఖరి కొనసాగిస్తున్నది.

అలాగే రాష్ట్రంలో గతంలో హామీ ఇచ్చిన ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీలను తుంగలో తొక్కింది. అంతే కాకుండా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించేందుకు ప్రణాళిక ప్రకటించింది. రాష్ట్ర ప్రజల పట్ల బిజెపి ప్రభుత్వ మొండి వైఖరిని సమావేశం తీవ్రంగా ఖండించింది.

వ్యవసాయ చట్టాలను తక్షణం రద్దు చేయడంతోపాటు చట్టబద్ధమైన ఎంఎస్‌పి (MSP)ని అమలుచేయాలని, నేషనల్ మానిటైజేషన్ పైపులైన్, లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని సమావేశం డిమాండ్ చేసింది.

ఈ దేశవ్యాపిత బంద్‌ను జయప్రదం చేయవలసిందిగా ప్రజాతంత్ర, లౌకిక పార్టీలకు, సంఘాలకు, సంస్థలకు సమావేశం విజ్ఞప్తి చేసింది. అదే విధంగా ఈ బంద్‌ను జయప్రదం చేసేందుకు పార్టీ శాఖలు, కార్యకర్తలు కృషి చేయాలని విజ్ఞప్తి చేసింది.

**త్రిపురలో వామపక్ష కార్యాలయాలపై బిజెపి దాడికి ఖండన**

నిన్న త్రిపుర రాజధాని అగర్తలాలో సిపిఐ(యం) రాష్ట్ర కార్యాలయంపై బిజెపి గూండాలు దాడి చేసి తగులబెట్టడాన్ని సమావేశం తీవ్రంగా ఖండించింది. అదేవిధంగా ఇటీవల కాలంలో వివిధ వామపక్ష కార్యాలయాలపైన, ప్రజాసంఘాల కార్యకర్తలపైన ఆ రాష్ట్ర ప్రభుత్వ మద్ధతుతో బిజెపి మూకలు దాడి చేయడాన్ని సమావేశం తీవ్రంగా గర్హించింది. ఈ దాడులను నిరసించాల్సిందిగా ప్రజాతంత్ర, లౌకిక శక్తులకు సమావేశం విజ్ఞప్తి చేసింది.

ఈ సమావేశంలో పి.మధు, వై.వెంకటేశ్వరరావు – సిపిఐ(యం), కె.రామకృష్ణ, జల్లి విల్సన్ – సిపిఐ, పోలారి – సిపిఐ (ఎం.ఎల్)న్యూడెమొక్రసీ, హరినాథ్ – సిపిఐ (యం.యల్) లిబరేషన్, పి.వి.సుందర రామరాజు, డి.వి.ఎన్.రాజు – ఫార్వర్డ్‌బ్లాక్, కాటం నాగభూషణం, ఖాదర్ బాషా – ఎంసిపిఐ(యు), చిట్టిపాటి వెంకటేశ్వర్లు – సిపిఐ(యం.యల్)న్యూడెమొక్రసీ, జె.జానకి రాములు, సుబ్బారాయుడు –ఆర్ఎస్‌పి, జాస్తి కిషోర్ బాబు – సిపిఐ(యం.యల్), సుధీర్ – ఎస్‌యుసిఐ(సి) పాల్గొన్నారు.

**జె.ప్రభాకర్**

వామపక్ష పార్టీల తరపున